**రోజూ 2జీబీ హైస్పీడ్ డేటాతో జియో కొత్త ప్లాన్**

ప్రముఖ ప్రైవేట్ టెలికాం ఆపరేటర్ రిలయన్స్ జియో రోజూ 2జీబీ హైస్పీడ్ డేటాతో రూ .1049 ప్రత్యేక ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. రోజువారీ హై-స్పీడ్ డేటా, అపరిమిత కాలింగ్, టాప్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు ఉచిత యాక్సెస్ అందించే ప్రీపెయిడ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఈ జియో ప్లాన్ మీకు సరిగ్గా సరిపోతుంది. ఈ ప్లాన్ ప్రయోజనాలేంటో ఇక్కడ వివరంగా తెలుసుకోండి.. ఈ రూ .1049 జియో ప్లాన్ మొత్తం 84 రోజులు చెల్లుబాటు అవుతుంది. ఇందులో ప్రతిరోజూ 2 జీబీ హై-స్పీడ్ డేటా లభిస్తుంది. అంటే మొత్తం 84 రోజుల్లో మొత్తం 168 జిబి డేటా ఆనందించవచ్చు. దీంతోపాటు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా లభిస్తాయి.


ప్రభాత సూర్య PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 21 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 76








PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## పోలీసులపై ముల్తానీల రాళ్ల దాడి

- పోడు భూముల్లో మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ అధికారులు
- పంట భూముల జోలికి రావద్దంటూ ముల్తానీ మహిళల తిరుగుబాటు
- ఇచ్చోడ ఎస్సై సహా 8 మందికి గాయాలు
- ఆదిలాబాద్ జిల్లా సిరిచెల్మలో ఘటన

# సిందూర్‌పై చర్చకు సై..

## నేటి నుంచే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- కీలకాంశాలపై పార్లమెంట్‌లో చర్చిస్తాం: కేంద్రం
- 8 కొత్త బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్రం
- జస్టిస్ వర్మ అభిశంసన తీర్మానం కూడా.. సజావుగా సాగేందుకు సహకరించండి
- అఖిలపక్ష భేటీలో విపక్షాలకు కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి
- సిందూర్, ట్రంప్ వ్యాఖ్యలు,బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై చర్చించాల్సిందే
- పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రకటన చేయాలి: విపక్షాలు



**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

పాకిస్తాన్ ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సహా కీలక అంశాలపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 21వ తేదీ వరకు కొనసాగుతాయి. పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్, బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ తర్వాత జరుగుతున్న ఈ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్ లేవనెత్తాల్సిన కీలక అంశాలపై - మిగతా2లో



## అసెంబ్లీలో రమ్మీ ఆడిన మంత్రి

- వీడియో విడుదల చేసిన ప్రతిపక్ష ఎన్సీపీ
- అన్నదాతల సమస్యల పరిష్కారంపై అధికార పక్షానికి శ్రద్ధ లేదు
- బీజేపీని సంప్రదించకుండా ఎన్సీపీ పక్షం ఏపనీ చేయలేకపోతోంది.
- పనిలేక ఆ పార్టీ మంత్రులు మొబైల్ గేమ్స్ ఆడుకుంటున్నారని ఆరోపణ




## పార్టీ ప్రయోజనాలకంటే దేశమే ముఖ్యం

- జాతీయ ఐక్యతకు రాజకీయ వైరం అడ్డుకాకూడదు "దేశం ప్రమాదంలో ఉన్నప్పుదు మీ విధానాలను పక్కన పెట్టాలి
- దేశమే గుర్తుండాలి.. అప్పుడే మనమంతా జీవించగలం.
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్


# వరంగల్‌లో తెలంగాణ క్రీడాపాఠశాల

- వెంటనే విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు
- రేవంత్‌రెడ్డిని కలిసిన వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు



**సూర్య న్యూస్ హైదరాబాద్**

వరంగల్‌లో తెలంగాణ క్రీడా పాఠశాల ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలించి.. అందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు క్రీడాశాఖ కార్యదర్శితో ఆయన మాట్లాడారు. వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల బృందం కడియం శ్రీహరి నేతృత్వంలో ఆదివారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసింది. ఈ బృందంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, మామిడాల యశస్విని‌రెడ్డి, కేఆర్.నాగరాజులు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ చాలాసేపు మాట్లాడారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఒక్క స్టేడియం మాత్రమే ఉందని, జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడల నిర్వహణకు ఉపయోగపడుతోందని, శిక్షణ కోసం కూడా ఉపయోగి స్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. వరంగల్ అన్ని వైపులా - మిగతా2లో



## డీలిమిటేషన్‌పై బీజేపీని నమ్మలేం

- జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించింది దక్షిణాది రాష్ట్రాలే
- నియోజకవర్గాల పునర్విభజనలో ఆ రాష్ట్రాలకు తీవ్ర నష్టం
- మందబలం చూసుకుని బీజేపీ ఏమైనా చేస్తామంటే కుదరదు
- జైపూర్ టాక్ జర్నలిజం 9వ ఎడిషన్ చర్చలో బీఆర్ఎస్ నేత కేటీఆర్



## మలేరియా నివారణకు దేశీయ టీకా

- అభివృద్ధి చేసిన ఐసీఎంఆర్
- 'అడ్‌పాల్సి వ్యాక్స్' పేరిట పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ టీకా అభివృద్ధి
- మలేరియా వ్యతిరేక పోరాటంలో ఈ టీకా కీలక అస్త్రం

# 'ధరణి'పై ఫోరెన్సిక్ ఆడిట్



- నాటి అనుమానాస్పద భూ లావాదేవీలపై దర్యాప్తు
- ఈ వారంలో కేరళ ప్రభుత్వ రంగ సంస్థతో ఒప్పందం!
- పైలట్‌గా సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలో ఆడిటింగ్
- అందుకు రెండు నెలలు పడుతుందంటున్న అధికారులు
- ఆ తర్వాత ఏకకాలంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు!

**సూర్య న్యూస్ హైదరాబాద్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల నిర్వహణ కోసం తెచ్చిన రి 'ధరణి'పోర్టల్ ద్వారా జరిగిన అనుమానాస్పద భూ లావాదేవీలను నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం త్వరలోనే ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించా లని నిర్ణయించింది. ఆడిట్ నిర్వహణ కోసం కేరళకు చెందిన కేరళ సెక్యూరిటీ అండ్ ఆడిట్ ఎష్యూరెన్స్ సెంటర్ (కేఎస్ఏఏసీ) అనే ప్రభుత్వ రంగ సంస్థతో ఈ వారంలో ఒప్పందం చేసుకోనున్నట్టు తెలుస్తోంది. తొలుత ఆడిటింగ్‌ను పైలట్ - మిగతా2లో



## 'అమృతా'లోచన!

- అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు చక్కెర రహిత పౌష్టికాహారం
- చిన్న పిల్లలు మధుమేహం బారినపడకుండా కాపాడేందుకు, ఆహార నిపుణుల సలహా మేరకు ఈ విధానం అమలు
- ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం కింద అందించే ఆహారం గోధుమలు, శనగపప్పు, పాలపొడి, నూనె, చక్కెరతో తయారు


# వరంగల్‌లో తెలంగాణ క్రీడాపాఠశాల

-మొదటిపేజీ తరువాయి

విస్తరిస్తున్న నేపథ్యంలో జనాభా పెరుగుతోందని, ఇందుకు అనుగుణంగా క్రీడా సేవల విషయంలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అవసరాలను తీర్చలేకపోతోందని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయడం ద్వారా ప్రత్యేక క్రీడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించొచ్చని, ఈ పాఠశాలు ఏర్పాటుకు అవసరమైన 20 ఎకరాల ప్రభుత్వ భూమి ధర్మసాగర్ మండలం ఉనికిచర్లలో అందుబాటులో ఉందన్నారు. వరంగల్‌కు చెందిన విద్యార్థులు క్రికెట్ ఆడటానికి ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో క్రికెట్ కోసం ప్రత్యేక స్టేడియం ఏర్పాటు చేయాలని కూడా కోరారు. క్రీడా పాఠశాలతోపాటు ప్రత్యేక క్రికెట్ స్టేడియాన్ని వీలున్నంత త్వరగా మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి క్రీడా పాఠశాలతో పాటు ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటుతో పాటు జిల్లా అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు.

**ఆసక్తికర భేటీ**

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు, మంత్రి కొండా సురేఖ దంపతులకు విభేదాలు వచ్చిన నేపథ్యంలో కొందరు ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా భేటీ కావడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల సీఎం రేవంత్ మంత్రి సురేఖ, ఆమె



కుమార్తె సుస్మితా పటేల్‌తో తన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఇప్పుడు ఆమెను వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యేలతో భేటీ కావడంతో ఈ సమావేశంలో రాజకీయంగా ఏం చర్చ జరిగిందన్నది ఆసక్తి నెలకొంది. ఇరుపక్షాలకు సర్దిచెప్పేందుకే రేవంత్ విడివిడిగా ఉమ్మడి వరంగల్ నేతలతో సమావేశమయ్యారని, వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలను కొంతకాలం పక్కనపెట్టేలా ఈ భేటీలో చర్చలు జరిగాయని తెలుస్తోంది.

# ‘ధరణి’పై ఫోరెన్సిక్ ఆడిట్

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టుగా చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్ణయించారు. అందులో భాగంగా రా జన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అనుమానాస్పద లావాదేవీలను పరిశీలించనున్నారు. ఫోరెన్సిక్ ఆడిటింగ్ విధివిధానాలు ఇప్పటికే రూపొందించినట్లు అధికార వర్గాల సమాచారం. వాటి ఆధారంగా భూలావాదేవీలను పరిశీలించేందుకు వీలుగా అవసరమైన డిజిటల్, మాన్యువల్ రెవె న్యూ రికార్డులను ఆ సంస్థకు అప్పగించనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. భూ రికార్డు ల వ్యవహారం కావటంతో ప్రైవేటు సంస్థలకు కాకుండా ప్రభుత్వ రంగ సంస్థకు ఆడి టింగ్ బాధ్యతలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఈ రెండు జిల్లా ల్లో అన్ని రికార్డులు పరిశీలించేందుకు రెండు నెలల సమయం పడుతుందని అధికారులు అంటున్నారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చిన ఫ లితాలను బట్టి ఫోరెన్సిక్ ఆడిటింగ్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కేరళ సంస్థతో ఒప్పందానికి సంబంధించిన ఫైలు సీఎం రేవంత్ వద్ద ఉందని, ఆయన ఆమోదం తెలిపిన వెంటనే ఒప్పందం కుదుర్చుకుని రంగంలోకి దిగుతామని రెవెన్యూ వర్గాలంటున్నాయి.

**పకడ్బందీగా ముందుకు...!**

ధరణి పోర్టల్‌లో జరిగిన అనుమానాస్పద లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం గతేడాదే నిర్ణయించింది. అయితే, రెవెన్యూ శాఖలో



సంస్కరణలు, ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకురావటం వంటి కార్యక్రమాలతో బిజీగా ఉండటంతో కొంత జాప్యం జరిగింది. ఆలస్యంగానైనా ఆడిటింగ్‌ను పకడ్బందీగా నిర్వహిస్తామని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. భూ లావాదేవీల డిజిటల్ ఫుట్ ప్రింట్స్‌ను పరిగణనలోకి తీసుకుంటామని అంటున్నాయి. భూరికార్డుల మార్పిడి, మ్యుటేషన్లు, యాజమాన్య హక్కుల బదిలీ, అసైన్డ్, ప్రభుత్వ భూముల విషయంలో జరిగిన అనుమానాస్పద లావాదేవీలతోపాటు అవి ఏ సమయంలో జరిగాయి? ఎక్కడి నుంచి జరిగాయి? ఏ అధికారి లాగిన్ ద్వారా జరిగాయనే వివరాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాగా, ఫోరెన్సిక్ ఆడిట్ కోసం పైలట్ ప్రాజెక్టు కింద బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు జిల్లాలను ఎంచుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోనుంది.

# ఫార్మా, ఏరోస్పేస్ దూకుడు

హైదరాబాద్

కరోనా మహమ్మారి, వేతనాల పెరుగుదల, ఉత్పత్తి వ్యయం పెరగడం, అమెరికా చైనా వాణిజ్య యుద్ధం తదితరాల నేపథ్యంలో పలు దేశాలు, కంపెనీలు ‘చైనా ప్లస్ వన్’వ్యూహాన్ని అనుసరిస్తున్నాయి. భారత్, థాయ్‌లాండ్, వియత్నాం, ఇండోనేసియా వంటి దేశాలు ఎక్కువగా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు వీలుగా ఆ దేశం వెలుపల వ్యాపార విస్తరణకు, పారిశ్రామిక రంగ అభివృద్ధికి మొగ్గు చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సైతం ఇదే వ్యూహంతో ముందుకు వెళుతోంది. రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు) శరవేగంగా అభివృద్ధి చెందుతుండటంతో తెలంగాణ పారిశ్రామిక ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తోంది. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలకు చిరునామాగా ఉన్న జిల్లాలు పారిశ్రామిక ఎగుమతుల్లో కీలకంగా నిలుస్తున్నాయి. అంతరిక్షం, రక్షణ, ఔషధాలు, కర్బన రసాయనాలు, ఎలక్ట్రిక్ పరికరాలు తదితర రంగాల ఎగుమతుల్లో ఎంఎస్ఎంఈలు గణనీయమైన పాత్రను పోషిస్తున్నాయి.

**ఏరో స్పేస్ వేగం..**

2023%–%24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర పారిశ్రామిక ఎగుమతులు రూ.1.16 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2022%–%23 (రూ.91,776 కోట్లు)తో పోలిస్తే 23 శాతం వృద్ధి నమోదైంది. గత (2024%–%25) ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి గణాంకాలు అందుబాటులోకి రానప్పటికీ డిసెంబర్ నాటికి ఏరోస్పేస్ రంగం ఎగుమతుల్లో భారీ వృద్ధి కనిపిస్తోంది. 2023%–%24లో ఈ రంగంలో ఎగుమతులు రూ.15,907 కోట్లు కాగా గత ఏడాది డిసెంబర్ నాటికి రూ.30,742 కోట్లకు చేరినట్లు అంచనా.



2024%–%25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి తెలంగాణ ఏరోస్పేస్, రక్షణ రంగ ఎగుమతులు రూ.41 వేల కోట్లకు చేరినట్లు లెక్కలు వేస్తున్నారు. మొత్తం మీద గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి తెలంగాణ పారిశ్రామిక ఎగుమతులు రూ.1.35 లక్షల కోట్లకు చేరినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కాగా ఏరోస్పేస్ రంగంలో అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తుండటంతో ఈ రంగం వేగంగా పురోగమిస్తున్నట్లు పరిశ్రమల శాఖ అధికారులు చెప్తున్నారు.

**కొనసాగుతున్న ఫార్మా ఆధిపత్యం**

తెలంగాణ పారిశ్రామిక ఎగుమతుల్లో ఫార్మా రంగం ఆధిపత్యం కొనసాగుతోంది. పారిశ్రామిక ఎగుమతుల్లో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు రాష్ట్రానికి వెన్నెముకగా నిలుస్తుండగా..ఫార్మా ఎగుమతుల్లో ఈ క్లస్టర్లు అధికంగా ఉండే సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలు అగ్రస్థానంలో ఉన్నాయి.

2023%–%24 నివేదికల ప్రకారం రాష్ట్ర పారిశ్రామిక ఎగుమతుల్లో ఈ నాలుగు జిల్లాల వాటాయే 87 శాతం మేర ఉంది. 2024%–%25 ప్రాథమిక నివేదిక ప్రకారం కేవలం రంగారెడ్డి జిల్లా నుంచే 40 శాతం ఎగుమతులు జరుగుతున్నాయి. రాష్ట్ర రాజధానికి పొరుగునే ఉండటం, పారిశ్రామిక పార్కులు, ఇతర మౌలిక వసతులు కేంద్రీకృతమై ఉండటం రంగారెడ్డి జిల్లాను అగ్రస్థానంలో నిలుపుతోంది.

**వచ్చే ఐదేళ్లలో రెట్టింపు**

ప్రస్తుతం అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, చైనా నుంచి ఎక్కువ మొత్తంలో పారిశ్రామిక దిగుమతులు జరుగుతుండగా, తెలంగాణ నుంచి సుమారు వంద దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. పారిశ్రామిక ఎగుమతుల్లో కీలకమైన ఎంఎస్ఎంఈలు ఓ వైపు అంతర్జాతీయ మార్కెట్ సప్లై చైన్‌లో కీలకంగా మారుతుండగా, మరోవైపు స్థానికంగా ఉపాధిలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది తెలంగాణ ఎంఎస్ఎంఈ పాలసీ ప్రకటించిన నేపథ్యంలో.. వచ్చే ఐదేళ్లలో పారిశ్రామిక ప్రగతి, ఎగుమతులు రెట్టింపు అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పాలసీలో భాగంగా ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు అవసరమైన భూమి, నిధులు, ముడి సరుకు, మార్కెట్‌తో అనుసంధానం, అన్ని పారిశ్రామిక పార్కుల్లో ఎంఎస్ఎంఈలకు 20 శాతం ప్లాట్ల కేటాయింపు వంటి ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో 25 వేల ఎంఎస్ఎంఈలు ఏర్పాటవుతాయని అంచనా వేస్తున్నారు.

## పోలీసులపై ముల్తానీల రాళ్ల దాడి

ఇచ్చోడ

అటవీ భూముల్లో మొక్కలు నాటడానికి అటవీ అధికారులు, పోలీసులు వెళ్లగా.. తమ భూముల్లో మొక్కలు నాటొద్దంటూ ముల్తానీలు(పోడు రైతులు) వారిపై రాళ్ల దాడి చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మ అటవీ పరిధిలోని కేశవపట్నం గ్రామంలో గత రెండు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం జరిగిన దాడిలో ఇచ్చోడ ఎస్ఐ సహా 8 మంది పోలీసులకు గాయాలయ్యావగా.. వారి వాహనం ధ్వంసం అయ్యింది. వెంటనే వారిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రతీ ఏటా ఈ అటవీ ప్రాంతంలో అధికారులు మొక్కలు నాటుతుంటారు. అందులో భాగంగానే శనివారం సిరిచెల్మ అటవీ పరిధిలోని 172, 174 కంపార్ట్‌మెంట్లలో మొక్కలు నాటేందుకు అధికారులు.. వారి భద్రత కోసం పోలీసులు వెళ్లారు. అక్కడి భూములు సాగు చేస్తున్న ముల్తానీలు.. నాటిన మొక్కలను పీకేసి ఆ భూములు తమవేనని, తమ భూముల్లో మొక్కలు నాటవద్దని అ?ధికారులతో వాగ్వాదానికి దిగారు. తమ జోలికి వస్తే ఇక్కడే కొడవళ్లతో ఆత్మహత్యలు చేసుకుంటామని.. అక్కడున్న మహిళా రైతులు బెదిరించడంతో అ?ధికారులు వెళ్లిపోయారు. తిరిగి ఆదివారం ఉదయం అధికారులు, పోలీసులు పకడ్బందీగా గ్రామానికి వెళ్లగా.. గ్రామస్థులంతా ఏకమై పోలీసులపై దాడి చేశారు. దీంతో కేశవపట్నంలో భారీగా పోలీసులను మోహరించారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఇచ్చోడ పోలీసు స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పోడు భూముల సమస్యపై అటవీ అధికారులతో చర్చలను కొనసాగించారు.

## ‘అమృతా’లోచన!



హైదరాబాద్

తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు చక్కెర రహిత పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. చిన్న పిల్లలు మధుమేహం బారినపడకుండా కాపాడేందుకు, ఆహార నిపుణుల సలహా మేరకు ఈ విధానం అమలు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం కింద అందించే ఆహారం గోధుమలు, శనగపప్పు, పాలపొడి, నూనె, చక్కెరతో తయారు చేస్తున్నారు. ఇందులో చక్కెర మినహా ఇతర పదార్థాల్లో ఐరన్, కాల్షియం, విటమిన్లున్నాయి. పిల్లలకు స్నాక్స్‌గా అందించే ఆహారంలో బలవర్ధక పదార్థాలు ఏమీ లేకపోగా.. అది మధుమేహానికి దారితీస్తోందని పోషకాహార నిపుణులు గుర్తించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద జరిగిన సమీక్షలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. పిల్లలకు ఇప్పటి నుంచే చక్కెర రహిత ఆహారం అలవాటు చేయాలి. ఇది వారికి భవిష్యత్తులోనూ ఉపయోగకరంగా ఉంటుందని, దీని ద్వారా వారికి మధుమేహం రాదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సమీక్ష మేరకు చక్కెర లేకుండా నూతన ఆహారపదార్థాల పట్టికను తయారు చేసేందుకు స్త్రీశిశు సంక్షేమ శాఖ సిద్ధమవుతోంది. దీనిపై పౌష్టికాహారం నిపుణులు, టీజీఫుడ్స్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రతిపాదనలు చేశారు. చక్కెరకు బదులుగా మాంసకృత్తులు అధికంగా ఉండే పదార్థాలను సైతం అంగన్‌వాడీ కేంద్రాల ఆహార పట్టికలో చేర్చనున్నామని అధికారులు తెలిపారు.

## డీలిమిటేషన్‌పై బీజేపీని నమ్మలేం



హైదరాబాద్

ఉత్తర భారతదేశంలోని ఎంపీల సంఖ్యపై ఆధారపడి ఏర్పడే కేంద్ర ప్రభుత్వం.. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి ఒక్క రాష్ట్రం ఎంపీలే కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదని తెలిపారు. జైపూర్‌లో జరుగుతున్న ‘టాక్ జర్నలిజం’9వ ఎడిషన్ చర్చా కార్యక్రమంలో కేటీఆర్ ఆదివారం మాట్లాడారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజనలో తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. డీలిమిటేషన్‌లో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వబోమని బీజేపీ ప్రభుత్వం చెబుతున్న మాటలను నమ్మలేమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే స్థానాలు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచలేదని గుర్తుచేశారు. అడగకముందే వారి రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకశ్మీర్, అస్సాంలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచారని మండిపడ్డారు.

మంద బలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీ లన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని తెలిపారు. ‘దేశంలో ప్రజాస్వామ్యం ఉంది. తనకు ఇష్టం వచ్చిన పనులు చేస్తానని బీజేపీ అనుకుంటే.. ఆ తర్వాత జరిగే పరిణామాలకు ఆ పార్టీ నే బాధ్యత వహించాల్సి ఉంటుంది’అని స్పష్టంచేశారు.

**బిహార్ ఓటర్ సర్వేపై అనుమానాలు**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియాలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదని కేటీఆర్ అన్నారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల సవరణ మొదటిసారి కానప్పటికీ దానిపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయని, కేంద్ర ఎన్నికల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. బిహార్ పరిణామాలపై తమకు చాలా అభ్యంతరాలు ఉన్నాయని, దేశంలోని మిగతా రాష్ట్రాలపై దీని ప్రభావం ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య విభేదాలు, విద్వేషాలు సృష్టించడం చాలా సులభమని అన్నారు. బిహార్ పరిణామాలు ప్రజలను విడగొట్టే రాజకీయ కుట్రలో భాగమేనని అనుమానం వ్యక్తంచేశారు. ఎన్నికల తరువాత ఫలితాలపై మాట్లాడటం కంటే ముందే ఇలాంటి విషయాల మీద దృష్టి పెట్టాలని సూచించారు. బిహార్‌లో 5 లక్షల మంది ఓట్లు గల్లంతు కావటం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. గత ఎన్నికల్లో కేవలం 12,500 ఓట్ల తేడాతో అక్కడ ఆర్జేడీ అధికారాన్ని కోల్పోయిందని గుర్తుచేశారు. ముందు దేశం.. ఆ తర్వాతే ప్రాంతం, మతం, కులం అని స్పష్టంచేశారు.

# సిందూర్‌పై చర్చకు సై..

-మొదటిపేజీ తరువాయి

విపక్షాలు కసరత్తు పూర్తిచేశాయి. నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమయ్యాయి. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనపై వర్షాకాల సమావేశాల్లో తీర్మానం ప్రవేశపెట్టబోతున్నారు.

**నిర్మాణాత్మక చర్చలకు సహకరించాలి**

వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు, ఉభయ సభల్లో నిర్మాణాత్మక చర్చలు జరిగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అధ్యక్షతన ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురుగన్‌తోపాటు కాంగ్రెస్ ఆర్జేడీ, జేడీ(యూ), సమాజ్‌వాదీ పార్టీ, వైఎస్సార్‌సీపీ, డీఎంకే, నేషనల్ కాన్ఫరెన్స్, టీఎంసీ, బీఆర్ఎస్, శివసేన(షిండే), ఆమ్ ఆద్మీ తదితర పార్టీల సభ్యులు హాజరయ్యారు.

విపక్షాలు తమ ఎజెండాను ప్రస్తావించాయి. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, పహల్గాం ఉగ్రవాద దాడి, భారత్%–%పాక్ ఘర్షణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను లేవనెత్తాయి. పొరుగు దేశాలతో విదేశాంగ విధానం, తాజా పరిస్థితులపై పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతుల కష్టాలు, దేశ ఆర్థిక వ్యవస్థ, మణిపూర్ అంశాలపై పూర్తిస్థాయిలో చర్చించాలని కోరాయి.

అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చ చేపట్టాలని డీఎంకే అభ్యర్థించింది. అఖిలపక్ష భేటీ అనంతరం కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మీడియాతో మాట్లాడారు. భారత్%–%పాక్ మధ్య యుద్ధం ఆపేశానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యకు దారితీసిన భద్రతా లోపాలు, బిహార్‌లో ఓట్ల జాబితా సవరణపై ప్రధాని మోదీ మాట్లాడాలని కోరినట్లు తెలిపారు.

**కొత్త బిల్లులు**

వర్షాకాల సమావేశాల్లో కేంద్రం 8 కొత్త బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. మణిపూర్ వస్తువులు, సేవల పన్ను(సవరణ) బిల్లు, జన్ విశ్వాస్(నిబంధనల సవరణ) బిల్లు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(సవరణ) బిల్లు, పన్నుల చట్టాలు(సవరణ) బిల్లులతో పాటు జియోహెరిటేజ్ సైట్స్, జియో%–%రెలిక్స్(సంరక్షణ), జాతీయ క్రీడా పాలన బిల్లు, జాతీయ డోపింగ్ నిరోధక(సవరణ) బిల్లులను ప్రవేశపెట్టనుంది.



మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించడానికి ప్రభుత్వం పార్లమెంట్ ఆమోదం కోరనుంది. వీటితోపాటు పెండింగ్‌లో ఉన్న సముద్ర వస్తువుల రవాణా బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, ఓడరేవుల బిల్లులపై చర్చించి, ఆమోదం తెలిపే అవకాశాలున్నాయి.

**చర్చకు వెనుకాడం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు**

ఆపరేషన్ సిందూర్ సహా జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత కలిగిన కీలక అంశాలపై పార్లమెంట్‌లో చర్చకు వెనుకంజ వేసే ప్రసక్తే లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. విపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇస్తామన్నారు. అఖిలపక్ష భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగేందుకు అధికార, విపక్ష సభ్యులు కలిసికట్టుగా పని చేయాలన్నారు.

వర్షాకాల సమావేశాలు ఫలవంతం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. పార్టీలకు, కూటములకు వేర్వేరు సిద్ధాంతాలు ఉన్నప్పటికీ పార్లమెంట్ కార్యకలాపాలకు సహకరించాల్సిన బాధ్యత అన్ని పక్షాలపైనా ఉందన్నారు. ఉభయ సభల్లో మాట్లాడేందుకు ఎక్కువ సమయం ఇవ్వాలని చిన్న పార్టీల ఎంపీలు కోరారని, అందుకోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

చిన్న ఎంపీలకు తగినంత సమయం ఇవ్వాలన్నదే తమ ఉద్దేశమని వివరించారు. విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు మినహా మిగతా సమయంలో ప్రధాని మోదీ పార్లమెంట్ సమావేశాలకు హాజరవుతారని కిరణ్ రిజిజు వెల్లడించారు. విపక్షాలు లేవనెత్తే అంశాలపై సంబంధిత కేబినెట్ మంత్రులు సమాధానం ఇస్తారని స్పష్టంచేశారు. 17 బిల్లులు ప్రవేశపెట్టబోతున్నామని, వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు.

ఆపరేషన్ సిందూర్ సహా జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత కలిగిన కీలకాంశాలపై పార్లమెంట్‌లో చర్చకు వెనుకంజ వేసే ప్రసక్తే లేదు. విపక్షాల ప్రశ్నలన్నింటికీ మేం సమాధానం ఇస్తాం. అయితే పార్టీలకు, కూటములకు వేర్వేరు సిద్ధాంతాలు ఉన్నప్పటికీ పార్లమెంట్ కార్యకలాపాలకు సహకరించాల్సిన బాధ్యత అన్ని పక్షాలపైనా ఉంది. విదేశీ పర్యటనలో ఉన్న రోజుల్లో మినహా మిగతా సమయంలో ప్రధాని మోదీ పార్లమెంట్ సమావేశాలకు హాజరవుతారు.

**కిరణ్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి**

భారత్–పాక్ మధ్య యుద్ధం ఆపేశానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యకు దారితీసిన భద్రతా లోపాలు, బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై ప్రధాని మోదీ స్పందించాలి. పొరుగు దేశాలతో విదేశాంగ విధానం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతుల కష్టాలు, దేశ ఆర్థిక వ్యవస్థ, మణిపూర్ అంశాలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్చించాలి.

**గౌరవ్ గొగోయ్, కాంగ్రెస్ ఎంపీ**

# తప్పుడు ప్రచారం తగదు

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తప్పుపట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్యలు చేశారు. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే పాశ్చాత్య మీడియా సంస్థలకు ఏఏఐబీ విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు. జూన్ 12న జరిగిన ఘోర దుర్ఘటనపై పైలట్ల తప్పదమే ముఖ్య కారణమన్న విధంగా వెస్ట్రన్ మీడియా కథనాలు వెలువరించింది. రెండు ఇంజన్లకూ వెళ్లే ఇంధనాన్ని కంట్రోల్ చేసే స్విచ్‌లను కెప్టెన్ ఆపేసినట్టు ఒక యూఎస్ అధికారిని ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తోసిపుచ్చింది. అంతర్జాతీయ మీడియాకు చెందిన కొందరు ఎలాంటి నిర్ధారణ లేకుండానే బాధ్యత లేని కథనాలు ప్రచురిస్తున్నారని, దర్యాప్తు కొనసాగుతుండగా ఇలాంటి కథనాలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొంది. తుది నివేదిక వచ్చేంత వరకూ మీడియా సంస్థలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసింది. బోయింగ్ 787-8 కుప్పకూలిన దుర్ఘటనలో విమానంలోని 241 మందితోపాటు కుప్పకూలిన ప్రదేశంలోని 19మంది మృతిచెందారు. భారతదేశ విమానయాన చరిత్రలోనే ఇది ఘోర దుర్ఘటనగా నిలిచింది.





# మళ్లీ మా నాన్నే సీఎం

**పాట్నా:** త్వరలో జరుగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, తన తండ్రి నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన కుమారుడు నిషాంత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు నితీష్ ఎంతో చేశారని, ప్రజలు ఎన్డీయేను గెలిపించి మరోసారి ప్రజాసేవ చేసే అవకాశం ఆయన కల్పిస్తారని పాట్నాలో ఆదివారంనాడు మీడియాతో మాట్లాడుతూ నిషాంత్ చెప్పారు. 'మళ్లీ మా నాన్నగారే సీఎం అవుతారు. ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటు చేస్తుంది. మేము గట్టి మెజారిటీతో గెలుస్తాం. గత 20 ఏళ్లుగా ఆయన చేసిన సేవలు, పనులకు గుర్తింపుగా మరోసారి నితీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారనే నమ్మకం నాకుంది' అని నిశాంత్ తెలిపారు.

**ఈ ఏడాది చివర్లో ఎన్నికలు**

ఈ ఏడాది అక్టోబర్–నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందించిన 75 ఏళ్ల నితీష్ కుమార్ మరోసారి అధికారాన్ని ఆశిస్తున్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ భాగస్వామిగా ఉన్నాయి. ఈసారి నితీష్ కుమార్ ఇండియా కూటమి నుంచి గట్టిపోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది. తేజస్వి యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్, కాంగ్రెస్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ, వామపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయి. నితీష్ పాపురాలిటీ తగ్గుతోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు ఆయన సారథ్యం వహించక పోవచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే బీహార్‌లో ఎన్డీయేకు నితీష్ సారథ్యం వహిస్తారని బీజేపీ స్పష్టత ఇచ్చింది. నితీష్ కుమార్ 2013లో ఎన్డీయేను విడిచిపెట్టి తన చిరకాల ప్రత్యర్థి లాలూ ప్రసాద్ యాదవ్‌తో చేతులు కలిపారు. 2017లో ఆర్జేడీని వీడి తిరిగి ఎన్డీయేలోకి వచ్చారు. 2022లో తిరిగి ఎన్డీయేతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో కలిసారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మరోసారి ఆయన పీఎం మోదీ క్యాంపులోకి వచ్చిచేరారు.



## అసెంబ్లీలో రమ్మీ ఆడిన మంత్రి

ముంబై

మహారాష్ట్రలో అధికార ఎన్‌సీపీ నేత, వ్యవసాయ శాఖ మంత్రి మాణిక్‌రావ్ కొకటే మరో వివాదంలో చిక్కుకున్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో సెల్‌ఫోన్‌లో రమ్మీ ఆడుతూ దొరికిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను ప్రతిపక్ష ఎన్‌సీపీ(ఎస్‌పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఎక్స్‌లో పోస్ట్ చేయడంతో గందరగోళం మొదలైంది. బీజేపీని సంప్రదించకుండా ఎన్‌సీపీ పక్షం ఏపనీ చేయలేకపోతోంది. దీంతో, పనిలేక ఆ పార్టీ మంత్రులు మొబైల్ గేమ్స్ ఆడుకుంటున్నారని ఆరోపించారు. అన్నదాతల సమస్యల పరిష్కారంపై అధికార పక్షానికి శ్రద్ధ లేదని కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివార్ మండిపడ్డారు. విమర్శలపై కొకటే స్పందించారు. 'అసెంబ్లీ సమావేశాల తీరును తెల్సుకునేందుకు నా సెల్‌ఫోన్‌ను తీశా. అయితే, అప్పటికే డౌన్‌లోడ్ చేసిన గేమ్ సడన్‌గా ఓపెనైంది. దాన్ని క్లోజ్ చేశాను. ఇదంతా కేవలం 5, 10 సెకన్లలోనే జరిగిపోయింది. అంతేతప్ప, గేమ్‌ను ఆడటానికి ఓపెన్ చేయలేదు'అని వివరణ ఇచ్చుకున్నారు. కాగా, కొకటే ఏప్రిల్‌లోనూ ఓ వివాదంలో చిక్కుకున్నారు. రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాల ద్వారా అందిన డబ్బును వివాహాలకే ఖర్చు చేస్తున్నారంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీంతో, ఆయన క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.

## పార్టీ ప్రయోజనాలకంటే దేశమే ముఖ్యం

దిల్లీ:

పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యమివ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ పేర్కొన్నారు. కొచ్చిలోని ఓ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సొంత పార్టీలో వ్యతిరేకత రావడంపై ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. జాతీయ ఐక్యతకు రాజకీయ వైరాలు అడ్డుకాకూడదన్నారు. "దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు మీ విధానాలను పక్కన పెట్టాలి. దేశమే గుర్తుండాలి. అప్పుడే మనమంతా జీవించగలం. నా దృష్టిలో దేశమే ముందు. మీరు ఏ పార్టీకి చెందినవారైనా సరే. ఆ పార్టీ లక్ష్యం మెరుగైన భారతదేశాన్ని సృష్టించడమే అవ్వాలి. సోషలిజం, స్వేచ్ఛ, నియంత్రణ వంటి భావజాలాలతో పార్టీలు భిన్నంగా ఉండవచ్చు. అయితే, సురక్షితమైన భారత్‌కు అవన్నీ కట్టుబడి ఉండాలి. జాతీయ భద్రతకు సంబంధించిన విషయం వస్తే అన్ని పార్టీలూ సహకరించుకోవాలి. మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంలో నేను తీసుకున్న వైఖరి కారణంగా కొందరు నాపై విమర్శలు చేశారు. కానీ, నేను చేసింది సరైందని నమ్మి.. నిలబడ్డా" అని థరూర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ హైకమాండ్‌తో మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించగా.. స్పందించేందుకు థరూర్ నిరాకరించారు.

**శశిథరూర్‌ను ఆహ్వానించేది లేదు**

**- కాంగ్రెస్ నేత కె.మురళీధరన్ వ్యాఖ్య**

కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ వ్యవహార శైలిపై సొంత పార్టీలో అసంతృప్తి పెరుగుతోంది. ఆయన్ను తమలో ఒకరిగా పరిగణించడం లేదంటూ తాజాగా ఆ పార్టీ సీనియర్ నేత కె.మురళీధరన్ వ్యాఖ్యానించారు. దేశ భద్రత అంశంపై ఆయన తన వైఖరిని మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆయన్ను ఆహ్వానించేది లేదన్నారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని శశిథరూర్ వ్యాఖ్యానించిన వేళ.. మురళీధరన్ ఈ మేరకు స్పందించారు. "శశిథరూర్ తన తీరును మార్చుకునే వరకు.. తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోం. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుంది" అని మురళీధరన్ మీడియాతో అన్నారు. ఇదిలా ఉంటే, మోదీ ప్రభుత్వ అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి శశిథరూర్ విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.

## మలేరియా నివారణకు దేశీయ టీకా

న్యూఢిల్లీ

దోమకాటు ద్వారా సోకే మలేరి యా వ్యాధితో దేశ వ్యాప్తంగా ప్రతిఏటా వేలాది మంది మరణిస్తున్నారు. ప్రాణాంతక మలేరియాను అరికట్టడానికి భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) దేశీయ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. భువనేశ్వర్‌లోని రీజినల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్(ఎన్ఐఎంఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీకి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ భాగస్వామ్యంతో 'అడ్‌పాల్సి వ్యాక్స్' పేరిట పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ టీకాను అభివృద్ధి చేసింది. మలేరియా వ్యతిరేక పోరాటంలో ఈ టీకా కీలక అస్త్రం అవుతుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇది రీకాంబినెంట్ మల్టీస్టేజ్ వ్యాక్సిన్ అని అంటున్నారు. ఇప్పటిదాకా నిర్వహించిన క్లినికల్ ప్రయోగాల్లో ఆశించిన ఫలితాలు లభించాయి. టీకా తీసుకున్న వారికి మలేరియా నుంచి పూర్తి రక్షణ లభించడంతోపాటు రోగ నిరోధక శక్తి తగ్గే ముప్పును ఇది గణనీయంగా నివారిస్తున్నట్లు తేలింది. మనుషుల్లో ప్లాస్మోడియం ఫాల్సిపరమ్ ఇన్ఫెక్షన్‌ను సమర్థంగా అడ్డుకుంటున్నట్లు వెల్లడయ్యింది. 'అడ్‌పాల్సివ్యాక్స్' తయారీ, విక్రయం కోసం అర్హత కలిగిన కంపెనీలకు లైసెన్స్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఐసీఎంఆర్ ప్రకటించింది. ఆయా కంపెనీల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ(ఈఓఐ) దరఖాస్తులను ఆహ్వానించింది.

## ఆదిత్య థాకరే, ఫడ్నవిస్ మంతనాలు ఊపందుకున్న ఊహాగానాలు


**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు కొత్తమీ కాదు. ఠాక్రే సోదరులు కలుస్తారంటూ కొద్దికాలంగా చెలరేగుతున్న ఊహాగానాలు ఇటీవల ఒకే వేదికపై ఉద్ధవ్, రాజ్ ఠాక్రే కలుసుకోవడంతో తెరిపిన పడ్డాయి. అయితే తాజాగా ఉద్ధవ్ ఠాక్రే, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు తెరలేచింది. ఇందుకు బలం చేకూరుస్తూ ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలోని ఓ హోటల్‌లో కలుసుకున్నట్టు సమాచారం. తొలుత ఆదిత్య ఠాక్రే శనివారం సాయంత్రం బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని సోఫిటెల్ హోటల్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికి హోటల్‌కు ఫడ్నవిస్ వచ్చారు. అక్కడ ఇద్దరు నేతలు 'రహస్య' సమావేశం జరిపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) మాత్రం ఫడ్నవిస్ హోటల్‌కు వెళ్లడం నిజమేనని, అయితే ఆయన ఆదిత్యను కలుసుకోలేదని తెలిపింది. వేర్వేరు కార్యక్రమాలకు కోసం వారిద్దరూ వచ్చారని, వారిమధ్య ఎలాంటి సమావేశం చోటుచేసుకోలేదని సీఎం కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ పొత్తు ఉంది. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యూబీటీ) విపక్ష మహా వికాస్ అఘాడిలో భాగంగా శరద్‌పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్‌తో పొత్తు కలిగి ఉంది. కాగా, శనివారం సాయంత్రం ఆదిత్య ఠాక్రే, ఫడ్నవిస్ సమావేశం కావడం యాదృచ్ఛికం కాకపోవచ్చని పలువురు శివసేన (యూబీటీ), బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. బీజేపీ, శివసేన (యూబీటీ) తిరిగి చేతులు కలిపితే అది ఆశ్చర్యకరమైన పరిణామం కాదనీ, 2019లోనూ ఈ పరిణామం జరిగిందని ఎన్‌సీపీ–ఎస్పీ నేత ప్రశాంత్ జగ్‌తప్ తెలిపారు. మహారాష్ట్రలో ఏదైనా జరగవచ్చని, 2019 తర్వాత కూడా అనేక అనూహ్య పరిణామాలను చూశామని చెప్పారు. రెండు పార్టీలు తిరిగి కలవాలని నిర్ణయిస్తే మహారాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోయేదేమీ ఉండదన్నారు. అయితే, శివసేన (యూబీటీ) వర్గం మహా వికాస్ అఘాడితోనే ఉండొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. లేదంటే ప్రజలను వంచించినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు.

**ఫడ్నవిస్ ఆహ్వానం**

ఈ వారం ప్రారంభంలో శాసన మండలిలో అంబాదాస్ దాన్వే ఫేర్‌ఫెల్ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవిస్ సైతం ఉద్ధవ్ తమ వైపు వస్తే స్వాగతిస్తామని అన్నారు. 2029 వరకూ తాము అక్కడకు (విపక్షం వైపు) వెళ్లే అవకాశం లేదని, ఉద్ధవ్ ఈవైపు (అధికార పక్షం) వచ్చే విషయం ఆలోచించుకోవచ్చని అన్నారు

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయన దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారంభంలో భారత సైన్యాన్ని ఆధునీకరించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణారావు, జూలై 16 1923న విజయవాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మించారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారిగా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తించారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణీపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసారు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్నరుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవసారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు. 1947 – 48లో జరిగిన భారత్–పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకులలో కృష్ణారావు ఒకరు. 1949 – 51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 – 66లో లడఖ్‌లో ఒక దళానికి, 1969 – 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహరించారు. 1970 – 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత – పాకిస్తాన్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత



నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది. 1975 – 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్యవస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978–79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనంతరం, పదోన్నతి పొందారు. 1979–81 మధ్య కాలంలో వెస్ట్రన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్– ఇన్ – చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యున్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణారావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984–89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తించారు. 1989 – 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 – 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్రవాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేందుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# అల్బనీస్‌పై ఆంక్షలు అహంకారపూరితం

పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలను దర్యాప్తు చేయడానికి ఐక్యరాజ్యసమితి నియమించిన ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ప్రెసిడెన్షియల్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం. యునైటెడ్ స్టేట్స్, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రాజకీయ, ఆర్థిక యుద్ధప్రచారం నిర్వహిస్తున్నారన్న నెపంతో ఆమెపై ఆంక్షలు విధించడం ఏ రకంగానూ సమంజసం కాదు. ప్రజాస్వామ్యం గురించి అనునిత్యం నీతులు వల్లించే అమెరికా సాక్ష్యాత్తు ఐక్యరాజ్యసమితి స్వతంత్ర నిపుణురాలిపై ఈ రకంగా ఆంక్షలు విధించి విషమ పరిస్థితులకు గురిచేయడం కడు గర్హనీయం. ఒక రకంగా అంతర్జాతీయ సంస్థల ఉద్దేశాలను, లక్ష్యాలను అమెరికా ధ్వంసంచేస్తూ అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తూనే ఉంది అని చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి కౌన్సిల్‌లోని దేశాలు ఆయుధ నిషేధం విధించాలని, ఇజ్రాయెల్‌తో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పిలుపునిచ్చారు. గాజా లో ఇజ్రాయెల్ ప్రవర్తనను జాతి నిర్మూలన చర్యలు, అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలుగా ఆమె అభివర్ణించారు. వృత్తి ఆర్థిక వ్యవస్థ నుండి జాతి విధ్వంసం వరకు అంటూ ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదికను ప్రచురించారు. 'ఆయుధ తయారీదారుల నుండి ఆర్థిక సంస్థల వరకు 48 మంది కార్పొరేట్ వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రభుత్వంతో వారి సహకారం ఆధారంగా లాభాన్ని ఆర్జించారు' అని ఆమె నివేదికలో ఆరోపించారు. దీనిని సహించని అమెరికా అన్యాయంగా ఆమెపై ఆంక్షలు విధించి తన దమననీతిని బట్టబయలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది. ఐక్యరాజ్యసమితి వ్యవస్థలో ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ని పదవినుండి తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్న అమెరికా ఒత్తిడి ప్రచారం చిట్టచివరికి విఫలమైన తర్వాత ఈ రకమైన ఆంక్షలు ముందుకువచ్చాయని స్పష్టంగా అర్థమవుతుంది. ఆమెపై ఇలా అన్యాయంగా ఆంక్షలు విధించడం అంతర్జాతీయ మానవ హక్కుల వ్యవస్థను మరింతగా బలహీనపరుస్తుంది. స్పెషల్ రిపోర్టర్లపై ఈ



రకమైన ఏకపక్ష ఆంక్షలను అమెరికా విధించడం ఏమాత్రం సమంజసం కాదు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఇప్పుడు ఆస్తుల ఫ్రీజింగ్, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కొనడం బాధాకరం. 'ఈ ఆంక్షలు నన్ను తిరగకుండా నిరోధించవచ్చు. సాధారణంగా నాతో నిమగ్నమయ్యే వ్యక్తులపై ఈ ఆంక్షలు ప్రభావాన్ని చూపిస్తాయి. అమెరికా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల పరిరక్షకులకు ప్రమాదకరమైన సంకేతంగా నిలిచింది' అని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అమెరికా తనపై ఆంక్షలు విధించడాన్ని ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఖండించి ఈ ఆంక్షల చర్యను 'అపరాధ భావన'గా అభివర్ణించారు. 'శక్తివంతులు శక్తి లేని వారి కోసం మాట్లాడే వారిని శిక్షించడం బలానికి సంకేతం కాదు. అది అపరాధానికి సంకేతం. తనపై అమెరికా విధించిన ఆంక్షలను మాఫియా తరహా బెదిరింపులను తలపిస్తున్నాయి. విమర్శకులను శిక్షించే ప్రయత్నంలో భాగంగానే అమెరికా ఈ తరహా ఆంక్షలు విధిస్తూనే ఉంది అని అవగతం అవుతుంది. ప్రపంచ సమస్యలపై నివేదించడానికి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులలో ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒకరుగా ఉన్నారు. మానవ హక్కుల మండలి ప్రత్యేక విధానాలు అని పిలువబడే దాని కింద ప్రత్యేక రిపోర్టర్లను నియమిస్తారు. కౌన్సిల్ ఆదేశాన్ని నెరవేర్చడంలో స్పెషల్ రిపోర్టర్లు ఒక ముఖ్యమైన పాత్రని పోషిస్తున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సమస్యలను పర్యవేక్షించడానికి, నివేదించడానికి నియమించబడిన స్వతంత్ర నిపుణులుగా కొనసాగుతారు. వారు జెనీవాలోని కౌన్సిల్‌కు, అలాగే న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి క్రమం తప్పకుండా నివేదిస్తారు. ఈ నిపుణులు వారి వ్యక్తిగత హోదాలో పనిచేస్తారు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒక అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయవాది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ ఇంటర్నేషనల్ మైగ్రేషన్‌లో అనుబంధ స్కాలర్, మధ్యప్రాచ్యంలో నిపుణురాలు. ఆమె ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిపుణురాలుగా కొనసాగుతున్నారు. 2023 అక్టోబర్‌లో గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఆమె ఇజ్రాయెల్ యుద్ధ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శాంతికోసం కృషి చేస్తూనే ఉన్నారు. గాజా ప్రాంతంలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధాన్ని 'జాతిహత్య'గా ఫ్రాన్సెస్కా అల్బనీస్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధోన్మాదాన్ని 'ఆధునిక చరిత్రలో అత్యంత క్రూరమైన మారణహోమాలలో ఒకటి' అని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిని ఉద్దేశించి ఆమె పేర్కొనడం గమనార్హం. అంతర్జాతీయ సంస్థలు నియమించిన వ్యక్తులపై దాడులు, ఆంక్షలు, బెదిరింపులను నియంత్రించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. శాంతి కోసం కృషి చేస్తున్న ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై ఆంక్షలు విధించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతూనే ఉంది. ఆంక్షలు ప్రమాదకరమైన ప్రమాణాలను నెలకొల్పుతాయని ఐక్యరాజ్య సమితి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై అమెరికా ఆంక్షలను వెనక్కి తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిసహా అనేక సంస్థలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అంతిమంగా ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ దిశగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

# టీ బీజేపీలో కుదుపు

కేంద్రంలో పాలనతోపాటు పార్టీని వదలని నేతలు, కార్యకర్తలు ఉన్న పార్టీగా పేరున్న బీజేపీలో పెద్దగా రాజకీయ సంక్షోభాలు కనబడవు. ఢిల్లీ గద్దెనే కాకుండా ఉత్తరభారతంలో అత్యధిక రాష్ట్రాల్లో తమ పాలనను నిలుపుకొంటున్న బీజేపీ.. దక్షిణాదిలో పాగా వేయాలని సుదీర్ఘ కాలంగా కలలు కంటున్నది. గతేడాది ఆంధ్రప్రదేశ్ పాలక కూటమిలో భాగమైనందుకు తెలుగు రాష్ట్రాల బీజేపీ అనుయాయులు మురిసిపోతున్నారు. అదే ఊపులో తెలంగాణలో కూడా డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేయాలని వారు ఉబలాటపడుతున్నారు. నిజానికి రాజకీయ సమీకరణాలు కుదరక, కాంగ్రెస్ తప్పిదాల వల్ల తెలంగాణలో బీజేపీ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో చెప్పుకోదగ్గ స్థానాలు సాధించగలిగింది తప్ప, ఇప్పటికీ ఈ నేలకు చెందిన ఓటర్ల మనస్సుల్లో 'ఇది మా పార్టీ' అన్న ముద్రను వేయలేకపోయింది. పార్టీలో ఉన్న నేతలతో పాటు తమ రాజకీయ అవసరాల కోసం చేరిన కొందరు రాజకీయ జీవులు తప్ప కొత్తగా ఆ పార్టీకి బలం చేకూరేలా జరిగిన పరిణామాలేవీ లేవు. ఎన్నికల సమయంలో గాలివాటం లాభం తప్ప జనం ఆ పార్టీ వెంట ఉన్నారని చెప్పడానికి రుజువులేమీ కానరావు. ఆ పార్టీ నాయకుల వెంబడి ఎప్పుడూ ఉండే కాషాయ తలపాగాల పాత ముఖాలే తప్ప కొత్తవేవి కానరావు.

అయితే కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వం. కాబట్టి, తెలంగాణను కూడా బుట్టలో వేసుకొనే విద్య ఏదో వారి దగ్గర ఉంటుందనే ఆశ ఆ పార్టీ నాయకుల్లో ఉంది. తెలంగాణలో ఎటూగాని నేతలకు ఆశ్రయంగా పనికి రావడంతో ఆ పార్టీ నాయకుల సంఖ్య కూడా పెరిగింది. అయితే, ఈ మధ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక సమయంలో ఆ పార్టీ కొంత కుదుపులు ఎదుర్కోవలసి వచ్చింది. ఎన్నడూ లేని విధంగా కొందరు నేతలు తమ అసంతృప్తిని బహిరంగ చర్చకు తెచ్చారు. ఆ పదవిని ఆశించినవారిలో ఈటెల పేరు కూడా వినవచ్చింది. తనకు పదవిని కట్టబెట్టనందుకు ఆయన అలకబూనినట్టుగా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే నిస్పృహలో జారుకున్నట్టుగా తెలుస్తున్నది. పార్టీ లైన్‌ను దాటి బహిరంగంగా ఎవరూ నోరు జారవద్దన్న అధిష్ఠానం ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఓ సీనియర్ నేతపై పరోక్షంగా మాటల దాడికి దిగడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఆ పార్టీలో నేతల మధ్య సఖ్యత కొరవడిందని చెప్పేందుకు నిదర్శనం. నిజానికి ఈటెలను బీజేపీ రాజకీయంగా ఎంతగానో కాపాడింది. ఎమ్మెల్యేగా ఓడిపోయినా మేడ్చల్ పార్లమెంట్ సీటిచ్చి గెలిపించుకుంది. బీఆర్ఎస్‌ను వదిలిపెట్టిన తర్వాత ఆయన ఓ రాజకీయ శూన్యంలోకి కూరుకుపోయారు. తన చుట్టూ భూకబ్జాల కేసులు చుట్టుముట్టాయి.

# ఈ అరకొర నివేదిక దేనికి?!

ఒక పెను విషాదంపై జరిగే దర్యాప్తు ఎంతో బాధ్యతాయుతంగా వుండాలి. ఆ ఉదంతంలో అసలు జరిగిందేమిటో చెప్పే ప్రయత్నం చేసినప్పుడు అస్పష్టతకు తావీయకూడదు. ప్రాథమిక దర్యాప్తుకైనా, పూర్తిస్థాయి దర్యాప్తుకైనా ఇదే వర్తిస్తుంది. కానీ గత నెల 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం విషయమై శుక్రవారం అర్థరాత్రి వెలువరించిన ప్రాథమిక దర్యాప్తు ఆ నియమాలను ఉల్లంఘించింది. బాధిత కుటుంబాల్లో అయోమయాన్ని మరింత పెంచింది. ఆ ప్రమాదం వైమానిక ప్రమాదాల చరిత్రలో పెద్దది. ఆ విషాద ఘటన సమ యంలో విమానంలో 242 మంది ప్రయాణికులుండగా, ఒకరు క్షేమంగా బయటపడ్డారు. భవంతిపై కూలినందువల్ల అక్కడున్న 19 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానంలో ఇంధనాన్ని నియంత్రించే స్విచ్‌లు రెండూ ఆపివేసి వుండటం వల్లనే ప్రమాదం జరిగివుండొచ్చని దర్యాప్తు చేస్తున్న విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక భావించింది. ఇది కేవలం ప్రాథమిక నివేదికే గనుక వెంటనే నిర్ణయానికి రావటం తగదని కేంద్ర వైమానిక మంత్రిత్వ శాఖ అంటున్నది. మంచిదే. అటువంటప్పుడు ఏఏఐబీ నివేదిక స్విచ్‌ల విషయంలో మరింత సమాచారం అందాకే వాటిని ప్రస్తావించి వుండాల్సింది. పైలెట్ల సంఘం కూడా నివేదికను తప్పుబడు తోంది. పైలెట్ల తప్పిదమే కారణమని అర్థం వచ్చేలా నివేదిక వుండటం సరికాదని విమర్శిస్తున్నారు. దర్యాప్తులో తమ ప్రతినిధికి ఇప్పటికైనా చోటీయాలని వారు అంటున్నారు. ఈ అయోమయం ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో వున్న బాధిత కుటుంబాలను మరింత నొప్పించదా? అంతర్జాతీయ వైమానిక నిబంధనల ప్రకారం ప్రమాదం జరిగిన ఏడాదిలోగా తుది నివేదిక రావాలి. ఈలోగా విడుదల చేసే ప్రాథమిక నివేదిక పైలెట్లను తప్పుబట్టే విధంగా వుండటం, ఆ తర్వాత దాన్ని ప్రామాణికంగా తీసుకోవాల్సిన అవసరం లేదనటం న్యాయమేనా? ఘటనా స్థలంలో దొరికిన స్విచ్‌లున్న పరికరంలో అవి రెండూ 'ఆన్' చేసివున్నాయి. కానీ కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో ఒక పైలెట్ మరొకరితో 'ఇంధనం ఎందుకు నిలిపివేశావ్' అని అడగటం, అందుకు రెండో పైలెట్ 'నేనలా చేయలేదే...' అంటూ జవాబివ్వటం వినబడటాన్నిబట్టి స్విచ్‌లు ఆపివేసి వున్నట్టు దర్యాప్తు బృందం నిర్ధారణకొచ్చింది. కానీ రెండో పైలెట్ ఆ వెంటనే వాటిని సరిచేసి వుండొచ్చని, అందుకే అవి సక్రమంగా వున్న స్థితిలో లభించాయని నివేదిక అంటున్నది. ఈ సంభాషణల్లో అడిగిన వారెవరో, జవాబిచ్చిన వారెవరో దర్యాప్తు చేసినవారు గుర్తించారా? గుర్తించి వుంటే ఆ సంగతి వెల్లడించటానికి వారికున్న అభ్యంతరమేమిటి? ఒకవేళ అలాంటి అభ్యంతరం వున్నప్పుడు అసలు ఆ సంభాషణను బయటపెట్టడం దేనికి? విమానంలోని యాంత్రిక వ్యవస్థలు సంక్లిష్టమైనవి. విమాన గమనంలో మనుషుల జోక్యం దాదాపు అవసరం లేని 'ఫ్లై బై వైర్' వ్యవస్థ అందుబాటులోకొచ్చి దశాబ్దాలవుతోంది. ముఖ్యంగా విమానం టేకాఫ్ సమయంలోనూ, దిగే సమయంలోనూ ఆ వ్యవస్థ పూర్తిగా తనకు తానే అన్నిటినీ సరిచేసుకుంటుంది. పైకెగిరినప్పుడూ, కిందకు దిగినప్పుడూ అవసరమైన ఇంధనం సరఫరా అయ్యేలా చూసుకుంటుంది. ఇవి విఫలమైన పక్షంలో పైలెట్ అవసరమైన మార్పులు చేసుకోవ డానికే స్విచ్‌లుంటాయి. రెండు స్విచ్‌లకూ రెండువైపులా రింగ్‌లుంటాయి. వాటికి ప్రత్యేక లాకింగ్ వ్యవస్థ వుంటుంది. మనిషి ప్రత్యేకించి వాటిని స్విచాన్ చేయటానికైనా, స్విచాఫ్ చేయటానికైనా ముందు ఆ లాకింగ్‌ను తెరవక తప్పదు. రెండు స్విచ్‌లూ ఆగిపోవటానికి మధ్య సెకను వ్యవధి వుందని తేల్చారు. పైగా పైకెగురుతున్న సమయంలో ఎక్కువ ఇంధనం సరఫరా కావాల్సి వుండగా దాన్ని కావాలని ఏ పైలెట్ కూడా స్విచాఫ్ చేయడు. దానిపై దర్యాప్తు బృందం ఏ నిర్ధారణకూ రాలేదు. పైలెట్లుగా వ్యవహరించినవారి చరిత్ర చూసినా ఉద్దేశపూర్వకంగా ఆపివుంటారని ఊహించటం అసాధ్యం. ప్రధాన పైలెట్ సుమీత్ సభర్వాల్‌కు బోయింగ్ 787ను 8,600 గంటలు నడిపిన సర్వీస్ (మొత్తంగా 15,638 గంటల సర్వీస్) వుండగా, కో పైలెట్ క్లైవ్ కుందేర్‌కు బోయింగ్‌పై 1,100 గంటల అనుభవం, మొత్తంగా 3,403 గంటల అనుభవం వుంది. ఇద్దరూ ఈ విమానం నడపటానికి ముందు తగినంత విశ్రాంతి తీసుకున్నవారే. ప్రధాన పైలెట్ పర్యవేక్షణలో కో పైలెట్ ఇష్టానుసారం చేయటం సాధ్యపడదు. ఒకవేళ ఆ ప్రయత్నం జరిగివుంటే వాగ్వాదం చోటుచేసు కునేది. అది రికార్డయ్యేది. పూర్తి స్థాయి పారదర్శకతకు దర్యాప్తు సంస్థ ఎందుకు వెనకాడుతోంది? ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను కేవలం ఒక ప్రశ్న, జవాబు స్థాయికి కుదించటంలోని మర్మమేమిటి? అటు తర్వాత లేదా అంతకుముందు వారేం మాట్లాడుకున్నారు? ఇది చెప్పకపోతే పైలెట్లలో ఒకరు ఆత్మాహుతికి పాల్పడ్డారా అనే సంశయం బయల్దేరుతుంది. ఎయిర్‌లైన్స్ రేటింగ్స్ వెబ్‌సైట్ ప్రధాన సంపాదకుడు జెఫ్రీ థామస్ అడుగుతున్నది ఇదే. దర్యాప్తు ఫలితాల గురించి అంతర్జాతీయంగా అనేకులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే ఈ రకం విమానాలను బ్రిటిష్ ఎయిర్‌వేస్ సంస్థ, వర్జిన్ అట్లాంటిక్ సంస్థ ప్రధానంగా వినియోగిస్తున్నాయి. ప్రాథమిక నివేదిక విడుదల చేయటం స్వాగతించదగిందే. కానీ ఇప్పటికే వున్న సంశయాలను మరింత పెంచేలా, అస్పష్టత అలుముకునేలా అది వుండటం సరికాదు. పైలెట్ల మధ్య జరిగిన సంభాషణ పూర్తి పాఠం విడుదల చేస్తే అటు పైలెట్‌ల సంఘం అభ్యంతరాలతోపాటు, ఇటు బాధిత కుటుంబాల సంశయాలు కూడా సమసిపోతాయి.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ఇండ్ల నిర్మాణం చేపట్టివారికి వెంటనే మొదటి దప డబ్బులు విడుదల చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్**




**భూదాన్ పోచంపల్లి, జూలై 20( ప్రభాత సూర్య):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, నిర్మాణం చేపట్టిన వారికి వెంటనే మొదటి దప డబ్బులు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం కంజర్ల అశోక్ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో అనేకమంది పేదలు నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వాళ్ళు నిలవ నీడ లేని వాళ్ళు చాలామంది ఉన్నారని వారందరికీ పార్టీలకతీతంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు లేకున్నా, ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు కాపురాలు ఉంటున్న వారికి మొదటి ప్రాధాన్యతగనే గుర్తించి ఇందిరమ్మిండ్లను ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జిల్లాలో అక్కడక్కడ రాజకీయాలు చూస్తూ అర్హత ఉన్న ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా పారదర్శకంగా పేదలకు ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇండ్ల బునాది తీయగానే వెంటనే మొదటి దప బిల్లు ఇవ్వాలని లేకపోతే సొంత డబ్బులు పెట్టుకుని బునాది, బేస్మెంటు నిర్మాణం చేసే పరిస్థితిలో కూడా చాలామంది పేదలు లేరని అన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వమే మెటీరియల్ ఇప్పియాలని అన్నారు. పిల్లాయపల్లి గ్రామంలో రోడ్లు మొత్తం దెబ్బతిని గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి గుంతలను పూడ్చాలని నెల రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు ఇస్తే నేటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం సిజన్ కాబట్టి గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే పరిస్థితి ఉన్నదని సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని, గ్రామాలలో హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు.

ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, శాఖ సభ్యులు పగిళ్ల మల్లారెడ్డి, కాగు నర్సింహ , బాత్కక బిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



**రాజపేట, జూలై 20( ప్రభాత సూర్య):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మాజి సర్పంచ్ బొంగును ఉప్పలయ్య, పట్టణ అధ్యక్షులు బేడిదే వీరేశం, మాజీ సర్పంచ్ ఎడ్ల రాంరెడ్డి, చెరుకు కనకయ్య,సోమలింగం, ఎర్రగొకుల చంద్రయ్య, టిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోత్కుపల్లి నవీన్, మండల యువజన ఉపాధ్యక్షులు పాండవులు బిక్షపతి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గంధ మల్ల సురేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మ భాస్కర్, తాడూరి రవి, యువజన నాయకులు గజ్జల రాజు, వరిమాడ్ల బాలకృష్ణ, మోత్కుపల్లి బాలకృష్ణ,తుమ్మ ప్రశాంత్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండగ సంబరాలు...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** బోనాల పండుగ పురస్కరించుకొని మాదాపూర్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో నీ పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. డప్పు చప్పులతో అమ్మవారికి బోనాలు సమర్పించి వారి ఒక కోరికలు నెరవేర్చుకున్న భక్తులు.

## బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాలను సందర్శించిన బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి ప్రభాత వార్త :** ఆదివారం బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారబోయిన రవికుమార్ యాదవ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను సందర్శించిన అనంతరం మక్తా మహబూబ్ పేట్ లోని పోచమ్మ దేవాలయం ను సందర్శించిన మారబోయిన రవికుమార్ ని ఆలయ కమిటీ వారు శాలువా తో సత్కరించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులచే ఆశీర్వాదాలు వారికి అందజేశారు. అనంతరం ఎం.రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆలయ కమిటీ సభ్యులకు ధన్య వాదాలు తెలుపుతూ.. పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మ దయ అందరి పై ఉండాలనీ, ప్రజల కి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి పార్టీ నేతలు గుండె గణేష్ ముదిరాజ్, శివరాజు, శ్రీను, రాము, బాబు, శ్రీధర్, నరేశ్ , రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ లో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, జూలై 20( ప్రభాత సూర్య):** తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి, కొండ గిరి గౌడ్, చౌట బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, వడ్డేపల్లి రాములు, పాశం కృష్ణ, ఏర్పుల అంజమ్మ, గుండమ్మల సతీష్ కుమార్, బొడ్డుపల్లి గాలయ్య, చిలివేరు శంకర్ , జక్కడి యాదిరెడ్డి, రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీను, ఉప్పల ఆంజనేయులు, చిలువేరు ముత్యాలు, చింతకింది ఉష, సికీలా మెట్ల ప్రభాకర్, సుధాకర్, కొప్పు రామకృష్ణ పాల్గొన్నారు.

## కాటేపల్లి టైర్ల కంపెనీని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మోట కొండూరు, జూలై 20( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన టైర్ల కంపెనీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య సందర్శించారు. తాజాగా పలు యూట్యూబ్ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఆధారంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే స్వయంగా క్షేత్రస్థాయిలో కంపెనీని పరిశీలించారు అక్కడ జరిగే క్రియలను పరిశీలించారు. రైతులకు ఎంతవరకు ఇబ్బంది కలుగుతుందని, కంపెనీ ఏర్పాటుకు గతంలో పర్మిషన్ తీసుకున్నారా ఇప్పటి ప్రభుత్వంలో పర్మిషన్ తీసుకున్నారా అడిగి తెలుసుకున్నారు. గతంలో తీసుకున్న పర్మిషన్ పై కంపెనీ ఏర్పాటు అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై తమపై తమ ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.. అప్పటి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సర్పంచి గ్రామసభల ద్వారా ఆ కంపెనీ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వడంతో పాటు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. కంపెనీలో అన్ని ప్రక్రియలను పరిశీలించారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పొల్యూషన్ బోర్డ్ అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ ప్రాంతంలో ఏర్పడిన కంపెనీల పరిమిషన్స్ పై , జరుగుతున్న కాలుష్యంపై పూర్తి విచారణ జరపాలని , ఒకవేళ ఈ కంపెనీ ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే కంపెని మూసివేయాలన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**నల్గొండ జూలై 20 ప్రభాత సూర్య** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ అన్నదాత మృతి చెందిన సంఘటన నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. చందనపల్లి గ్రామానికి చెందిన రైతు అమరేందర్ రెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందారు. మృతునికి ఒక భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతుని వారి బంధువులు గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మృతి పట్ల మాజీ సర్పంచ్ సురిగి రమేష్ గౌడ్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ రైతు అమరేందర్ రెడ్డి మృతి చెందిన వార్త వినగానే నేను తట్టుకోలేక పోయానని వారు గ్రామంలో అందరికీ సుపరిచితుడని అందరిని పలకరిస్తూ తలలో నాలుక లాగా ఉండేవారని వారి జ్ఞాపకాలను గుర్తు చేశారు. పగలనక రాత్రనక నిత్యం తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేసుకుంటూ జీవనం కొనసాగుస్తుండేవాడని. వ్యవసాయం అంటే అతనికి ప్రాణం ఎప్పుడు చూసినా వ్యవసాయ పనులు చేసుకుంటూ చుట్టుపక్కల వారిని పలకరిస్తూ తన పనులో తాను నిరుగ్నమయ్యేవారని ఇలాంటి గొప్ప వ్యక్తి మన మధ్యన లేకపోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదాన్ని వ్యక్తం చేశారు

## బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ అమ్మ వారి ఆలయంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ కట్టా వెంకటేష్ గౌడ్ ఆహ్వానం మేరకు అమ్మ వారిని దర్శించిన తెలుగు దేశం పార్టీ నాయకులకు ఆలయ అర్చక బృందం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించి ఆశీస్సులను అందజేశారు. అనంతరం మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ కమిటీ తరపున శాలువలతో సత్కరించి ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహారాజ్ చే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి సన్నిధి లో శాలువాలతో సత్కరించి అమ్మ వారి ఆశీర్వచనాలు అర్చక బృందం చే అందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఆర్.కే చౌదరీ మాట్లాడుతూ.. శాంతి నగర్ అమ్మవారి ఆలయ కమిటీ నిర్వాహకులకు,మియాపూర్ శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయం నిర్వహణ కమిటీ సభ్యులకు తెలుగు దేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజల కు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతీ ఒక్కరికీ అమ్మవారి కృపా కటాక్షములు ఉండి వారి వారి రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ కే చౌదరీ తో పాటు మియాపూర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కి చెందిన నాయకులు తులసీ చౌదరి, అభిజిత్, రాజేష్, చేబ్రోలు నరేశ్, చిన్నా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శ్రీరాంనగర్ కాలనీ ఎ బ్లాక్ నందు ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాలు పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది, కాలనీ వాసులు పెద్దలు, మహిళలు,పిల్లలు కాలనీలో వున్నా కనకదుర్గ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది,అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షులు కె. శివకుమార్, టి.వి రమణ, విజయకుమార్ రెడ్డి, ఎం. ప్రసాద్ రావు, డాక్టర్ మల్లేష్, కె. శ్రీనివాస్, పాత్రుడు, నర్సింహారెడ్డి, పాల్గొని పారిశుధ్య కార్మికులకు , వారి ఇంచార్జి వేణు ని సన్మానించి, మగవారికి గిఫ్ట్, పారిశుధ్య సిబ్బంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కనక దుర్గ అమ్మవారి గుడి నిర్వాహకులకు బోనాలపండుగ కోసం ఆర్థిక సహాయం చేసి గుడి లో వారిని సన్మానించడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి సిమెంటు సహాయం దంటికి అశోక్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 20( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలోని ఉప్పరి ఉషయ్య, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి డబ్బులు లేకపోవడంతో మహ్మదాబాద్ యువసేన నాయకులు అదే గ్రామానికి చెందిన అశోక్ యాదవ్ కు విషయాన్ని చేరవేయగా వెంటనే స్పందించి 20 బస్తాల సిమెంటు దాతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నేను సహాయం చేయడం నాకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఎంతోమంది గూడు లేకుండా జీవనం కొనసాగిస్తున్నారు ఇలాంటి గూడుకు నా నుండి సహాయం అందడం గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువసేన గౌరవాధ్యక్షులు చిలకం వెంకటేష్, పచ్చిపాల మల్లేష్,చిలకం మహేష్, అధ్యక్షులు పచ్చిపాల సతీష్, ఉపాధ్యక్షులు కదారి విక్రమ్, సభ్యులు నల్ల రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,చిలకం మధు, విగ్నేష్, బన్నీ ,వినయ్, నరేష్, శివ, శ్రీకాంత్ ,సన్నీ, భరత్, అరవింద్,మల్లీ,శరత్ తదితరులు పాల్గొన్నారు

## పానీ పూరి షాపులపై తనిఖీ చేయని ఫుడ్ ఇన్స్పెక్టర్లు భయాందోళనలు ప్రజలు




**మద్దూర్ జులై 20 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో రావులపల్లి రోడ్డు పాత ఎస్బిఐ బ్యాంకు ముందు రాజస్థాన్ కు చెందిన ఒక పానీపూరి బండి పై ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఎందుకు తనిఖీలు చేయడం లేదని పలువురు అంటున్నారు. సమోసా కట్లీస్ అనేక రకాల కట్లీస్ తయారు చేయడంలో పలు రకాల లిక్విడ్ వాడటం వలన ప్రజలకు ఆకలి కావడం లేదని పలువురు తెలిపారు. ఆ లిక్విడ్ లో ఏముందో అందువల్లనే ప్రజలకు రాత్రి వరకు కూడా ఆకలి వేయడం లేదని ప్రజలు అంటున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు వెంటనే ఆ సెంటర్ పై తనిఖీ చేయాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతోని చెలగాటమాడుతున్న పానీ పూరి సెంటర్ పై దాడులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## దూదేకుల సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ నియామకం

**-జిల్లా అధ్యక్షులుగా షేక్ సలీం వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ లతీఫ్**





**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కొణిజర్ల మండలానికి చెందిన గ్రామీణ వైద్యులు దూదేకుల సంఘ సీనియర్ నాయకులు షేక్ సలీం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఖమ్మం పట్టణం త్రీ టౌన్ ఏరియాకు చెందిన ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ ను దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా కోర్ కమిటీ సభ్యులు గా నియమించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడేసాహెబ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సంఘం బలోపేతం కోసం సలీం లతీఫ్ పాటుపడాలని దివంగత నేత పకీర్ సాహెబ్ గాలిబ్ సాహెబ్ యొక్క ఆశయాలు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సుభాని బాబు జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సిద్ధిక్ జిల్లా నాయకులు షేక్ మస్తాన్ వలి కోటపాడు తదితరులు హాజరయ్యారు.

## టాప్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం



**నల్గొండ జూలై 20 సూర్య ప్రతినిధి** రోగులకు మెరుగైన వైద్యం అందించి వారి మన్ననలు పొందాలని స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్టీస్పెషల్టి ఆసుపత్రిని ఆదివారం ఆయన జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ హాఫీస్ ఖాన్, ముస్లిం మత పెద్ద మౌలానా,ఏసానోద్దీన్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నిర్వాహకులు డాక్టర్ ముదాబ్బిర్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు డాక్టర్ ముదాబ్బిర్ మాట్లాడుతూ హాస్పిటల్ ప్రత్యేకతలు పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ మొదలగు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులు, హనుమంతరావు, డాక్టర్ ఏ ఏ ఖాన్, సదాత్ లి, జునేద్ హస్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి వినతిపత్రం అందజేత



**ఆత్మకూర్, జూలై 20( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కి, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా విప్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్, పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోలుగూరీ రాజు, రాచమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్ సాయి,బీసు భాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23,24 న హాలో బీసీ చల్లో ఢిల్లీ జయప్రదం చేయండి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి

**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** ఈ నెల 23,24 న హాలో బీసీ చల్లో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి పిలుపునిచ్చారు. నిన్న ఖమ్మంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయనవరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కృష్ణమాచారి మాట్లాడుతూ ఈ నెల 23,24 తేదీల్లో ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ ధర్నా కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో జనాభాలో కులగణన చేపట్టాలని ఇంకా అనేక బీసీ డిమాండ్స్ తో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుండి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మోడేపల్లి కోరారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుండి చల్లో ఢిల్లీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వెళ్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయేన పుల్లారావు జిల్లా మహిళా అధ్యక్షురాలు




నలమాస సుగుణ ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య ప్రదాన కార్యదర్శి నాగయ్య కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి నాయకులు పులుసు అశోక్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య






**ఆత్మకూరు, జూలై 20( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు.. ఇందిరమ్మ ఇళ్ల పురోగతి , వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని,వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని,మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా,ఇందిరమ్మ ఈ ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు లేవని వాటిని పరిశీలించి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు..

# తుది శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తా

**పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ**

**రాజారంలో కాంగ్రెస్ పార్టీని వీడిన నలభై కుటుంబాలు కందాళ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిక**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర కాలంలోనే కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీని వీడి ప్రతిపక్ష పార్టీలో చేరుతున్నారంటే ఆ పార్టీ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో అధికార పార్టీకి చెందిన నలభై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాభి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ తన ఆశయం ప్రజా సేవని తుది శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తానని చెప్పారు. ఐదేళ్లు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో పార్టీలకి కులాలకు అతీతంగా అవకాశం ఉన్నంత వరకు ప్రజల సంక్షేమం కోసం పని చేశానని తెలిపారు డబుల్ బెడ్ రూం ఇండ్లు సంక్షేమ పథకాలు విద్యార్థుల ఉన్నత చదువులు పాఠశాలలు ఆలయాలు నిర్మాణం కోసం పార్టీలు చూడకుండానే సాయం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సాధారణంగా నాయకులు అధికార పార్టీలోకి ఆకర్షితులవ్వడం సర్వ సాధారణం కాని గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు ఎమ్మెల్యే స్థానిక మంత్రి ఎంపీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన రాజారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారంటే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పై పాలన పై ఆ పార్టీ వారు ఎంత వ్యతిరేకతతో ఉన్నారో తెలిసిపోతుందన్నారు. అధికార పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరడం రాబోయే ఎన్నికల గెలుపుకి నాంది అని తెలియజేశారు. పార్టీలో చేరిన వారు ఎలాంటి భయ భ్రాంతులకి గురికావాల్సిన అవసరం లేదని కందాళ ఉపేందర్ రెడ్డి అండగా ఉంటాడని అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తానని వారికి హామీ ఇచ్చారు.




# మృతుడి కుటుంబానికి 25 వేలు ఆర్ధిక సహాయం అందజేత

### మానవత్వం చాటుకున్న దేవస్థానం చైర్మన్, గ్రామం మాజీ సర్పంచ్

**ప్రభాత సూర్య ప్రతినిధి,మర్రిగూడ:** నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలం పరిధిలోని శివన్నగూడెం గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న ఇరిగి మల్లయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థాన చైర్మన్ యాదగిరి, మాజీ సర్పంచ్ సబిత రెడ్డి లు మృతుని కుటుంబానికి ఆసరాగా నిలిచారు. మృతుని అంత్యక్రియల నిమిత్తం దేవస్థాన చైర్మన్ రాపోలు యాదగిరి 20 వేలు, గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరి రెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.. మల్లయ్య గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికునుగా విధులు నిర్వహించడంతో ఆయన మరణానికి గ్రామస్థులు, సహచరులు, స్థానిక నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మల్లయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావున, నాయకులు, స్థానికులు, దాతలు ఆ కుటుంబానికి సాయం అందించాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల యాదగిరి రెడ్డి, చెరుకు లింగంగౌడ్, మోర నరసింహా, ఉడుతల యాదయ్య, తదితరులు పాల్గొని, మల్లయ్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు....





# ‘భళ్లాలదేవ’ నేనే చేయాల్సింది.. అందుకే ఆ పాత్ర వద్దనుకున్నా: జయసుధ తనయుడు

హైదరాబాద్: సినీ ప్రేక్షకులను విశేషంగా అలరించిన చిత్రాల్లో ‘బాహుబలి’ ఒకటి. ప్రభాస్, రానా, అనుష్క, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ కీలక పాత్రల్లో రూపొందిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఎస్.ఎస్.రాజమౌళి విజువల్ వండర్‌గానూ ప్రశంసలు అందుకుంది. ఇందులో ప్రతినాయకుడు భళ్లాలదేవుడి పాత్రలో రానా నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పాత్ర కోసం నటి జయసుధ తనయుడు నిహార్ కపూర్‌ను కూడా చిత్ర బృందం ఎంపిక చేసిందట. రెండు, మూడు వారాల పాటు ‘బాహుబలి’ మూవీ కోసం శిక్షణ తరగతులకు కూడా హాజరైనట్లు నిహార్ తాజా ఇంటర్వ్యూలో పంచుకున్నారు. “మొదట భళ్లాల దేవుడి పాత్రను రానానే చేయాల్సింది. ఆయన డేట్స్ కుదరకపోవడం వల్ల నన్ను సంప్రదించారు. నేను ఓకే చెప్పాను. దాదాపు నాలుగు వారాలు ట్రైనింగ్ సెషన్స్‌లోనూ పాల్గొన్నా. ఆ తర్వాత ‘ఈ పాత్ర రానా చేస్తానని చెప్పారు. మీరు కాలకేయ పాత్ర చేస్తారా’ అని చిత్ర బృందం అడిగింది. నేను ఆలోచనలో పడ్డా. కాలకేయుడి పాత్రకు సంబంధించిన ఒక క్యారికేచర్ చూపించారు. పాత్ర డిజైనింగ్ ఇలా ఉంటుందని వివరించారు. ఎక్కువగా ప్రొస్థటిక్ మేకప్ వేశారు. ఇదే విషయాన్ని అమ్మ వద్ద ప్రస్తావిస్తే, ‘నీ మొదటి సినిమా ఫేస్ కూడా సరిగా కనిపించటం లేదు. బాడీ కూడా కవర్ అయిపోతోంది. ప్రేక్షకులు గుర్తించరు’ అని సలహా ఇచ్చారు. దాంతో చేయనని చెప్పా. ఆ పాత్రను నటుడు ప్రభాకర్ చేశారు. క్యారికేచర్‌తో పోలిస్తే, తెరపై ఆ పాత్ర పూర్తిగా మారిపోయింది. ఇది చిన్న విషయం కాకపోయినా ఆ పాత్ర చేయనందుకు నేనేమీ బాధపడలేదు. మొదటి నుంచి దర్శకుడు రాజమౌళినే అన్ని విషయాలు నాతో నేరుగా మాట్లాడారు. ఆ తర్వాత సరదాగా రమ్మని షూటింగ్‌కు రమ్మని పిలిస్తే, రెండుసార్లు వెళ్లాను” అని నిహార్ వివరించారు. ‘బాహుబలి’ విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మూవీ రెండు భాగాలను కలిపి ‘బాహుబలి: ది ఎపిక్’ పేరుతో ఒకే సినిమాగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. అక్టోబరు 31న ‘బాహుబలి: ది ఎపిక్’ను విడుదల చేయనున్నారు.

# కనీసం వాటర్ బాటిల్ పట్టుకెళ్లనివ్వండి



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఎంతో బాగుందనే టాక్ వస్తే తప్పితే కొత్త సినిమా చూసేందుకు జనాలు థియేటర్లకు వెళ్లట్లేదు. అయితే ఇలా జరగడానికి మరో కారణం కూడా ఉంది. ఇప్పుడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్‌కి అలాంటి అనుభవమే ఎదురైంది. ఈ మేరకు ట్వీట్ చేయడంతో సదరు విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మిగతా చోట్ల ఏమో గానీ తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు చాలా థియేటర్లలో పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లు కళ్లు చెదిరేలా ఉంటాయి. తాజాగా ఓ సినిమా చూసేందుకు థియేటర్‌కి వెళ్లిన నిఖిల్ కూడా తినుబండరాల ధరలు చూసి షాకయ్యాడు. తను కొన్న టికెట్ రేటు కంటే వీటికే ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చిందని ట్విటర్‌లో చెప్పుకొచ్చాడు. కనీసం వాటర్ బాటిల్ పట్టుకుని వెళ్లేందుకైనా అనుమతించాలని రిక్వెస్ట్ చేశాడు. ఈ విషయంలో డిస్ట్రిబ్యూషన్ సర్కిల్ కాస్త దృష్టి పెడితే బాగుంటుందని, అప్పుడే జనాలు థియేటర్లకు వస్తారని అన్నాడు. కొన్నిరోజుల ముందు నిర్మాత నాగవంశీ కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇదే విషయమై తన అనుభవాన్ని బయటపెట్టారు. తలో రెండు పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ ఏకంగా రూ.1000కి పైనే అయ్యాయని అన్నారు. దీంతో ఇప్పుడీ విషయం మరోసారి చర్చనీయాంశమైంది. ప్రస్తుతం టాలీవుడ్ నిర్మాతలు.. జనాలు థియేటర్లకు రావట్లేదని తెగ బాధపడిపోతున్నారు. అయితే కంటెంట్ విషయంలో దృష్టి పెట్టడంతో పాటు వీటి రేట్లు కూడా అందుబాటులో ఉంటేనే జనాలు కాస్తోకూస్తో రావడానికి ఆసక్తి చూపిస్తారు. లేదంటే మాత్రం పూర్తిగా ఓటీటీలకు అలవాటు పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.



# రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల బహుమతి

గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్ తెలంగాణ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. హైదరాబాద్ బోనాల పండుగ సందర్భంగా ఈ ప్రకటనను విడుదల చేసింది. ‘నాటు నాటు’ పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన అనంతరం ఈ పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్‌పై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా అతడు తెలంగాణ పాటలను ప్రోత్సహిస్తున్న సందర్భంగా ఈ నగదుని ప్రకటించింది ప్రభుత్వం.



# రావణుడిగా మా నాన్నను తప్ప ఎవరినీ ఊహించుకోలేను

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప అని అందరికీ తెలుసు. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్ వంటి భారీ తారాగణంతో ఈ సినిమా తీశాడు. అందులో తనే కన్నప్ప పాత్రను పోషించాడు. మహాభారత్ సీరియల్ డైరెక్ట్ చేసిన ముకేశ్ కుమార్ ఈ చిత్రాన్ని అందంగా తెరకెక్కించాడు. జూన్ 27న విడుదలైన ఈ మూవీకి పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. ఇటీవల రాష్ట్రపతి భవన్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అయితే విష్ణు.. కన్నప్ప కంటే ముందు రామాయణాన్ని వెండితెరపై ఆవిష్కరించాలని ప్రయత్నించాడట! తాజాగా ఓ ఇంటర్వ్యూలో విష్ణు మంచు మాట్లాడుతూ.. రావణుడి పుట్టుక నుంచి చావు వరకు ఏమేం జరిగిందనే కథంతా నా దగ్గరుంది. దీనిపై సినిమా తీయాలని నేను గతంలోనే అనుకు న్నాను. ఈ ప్రాజెక్టులో సూర్య రాముడిగా నటిస్తే బాగుంటుందను కున్నాను. ఇదే విషయం గురించి మాట్లాడేందుకు 2009లో సూర్యను కూడా సంప్రదించాను. రాఘవేంద్రరావును డైరెక్టర్‌గా అనుకున్నాను. అయితే రాఘవేంద్రరావుకు నేను హనుమంతుడి రోల్ చేయడం ఇష్టం లేదు. ఇంద్రజిత్తుడి పాత్ర చేస్తే బాగుంటుందన్నారు. రావణుడి పాత్ర మా నాన్న పోషించాల్సింది. స్క్రిప్టు.. డైలాగులు అన్నీ పూర్తయ్యాయి, కానీ బడ్జెట్ సమస్య వల్ల సినిమా పట్టాలెక్కలేదు. భవిష్యత్తులో రామాయణ మూవీ చేస్తానో, లేదో కూడా తెలీదు! ఒకవేళ చేయాల్సి వస్తే మాత్రం రాముడిగా మళ్లీ సూర్యనే ఎంపిక చేసుకుంటాను. సీతగా ఆలియాభట్‌ను సెలక్ట్ చేస్తాను. రావణుడిగా మా నాన్నను కాకుండా ఎవరినీ ఊహించుకోలేను. హనుమంతుడి పాత్ర నేనే చేస్తాను. ఇంద్రజిత్తుగా సూర్య సోదరుడు కార్తీ, లక్ష్మణుడిగా కళ్యాణ్ రామ్, జటాయువుగా సత్యరాజ్ చేస్తే బాగుంటుంది అని విష్ణు చెప్పుకొచ్చాడు.

**భారీ బడ్జెట్‌తో బాలీవుడ్‌లో రామాయణ**

ప్రస్తుతం బాలీవుడ్‌లో రామాయణ సినిమా తెరకెక్కుతోంది. నితేశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్నారు. యష్ రావణుడిగా కనిపించనున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ కోసం దాదాపు రూ.4000 కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీంతో భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా రామాయణ నిలిచింది. ఈ మూవీ మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి రిలీజ్ చేయనున్నారు.



# పవన్ సినిమాలో రాశీ ఖన్నా?

టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు సమాచారం. అయితే ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ‘గబ్బర్ సింగ్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ‘ఉస్తాద్ భగత్ సింగ్’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.